## గౌరవనీయులైన డాక్టర్ జస్టిస్ జి రాధ రాణి

## క్రిమినల్ అప్పీలు నెం.1443/2007

**ఉత్తర్వు:**

హైదరాబాద్ సిటీ క్రిమినల్ కోర్టుల్లోని మూడో అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి , 08-10-2007న యస్.సి. నెంబరు.243/700లో తనను దోషిగా ప్రకటిస్తూ భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 304-I కింద 8 ఏళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ .2000/- జరిమానా, జరిమానా కట్టని పక్షంలో మరో 4 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆదేశిస్తూ వెలువరించిన తీర్పుకు వ్యాధితుడై అప్పీలు దారుడు –ఎ1 ఈ క్రిమినల్ అప్పీలు దాఖలు చేశాడు.

2.1. 2.1. ప్రాసిక్యూషన్ కథనం క్లుప్తంగా. 26-08-2006 తేదీ తెల్లవారు జామున 4.00 గంటల ప్రాంతంలో బేగం పేట్ పోలీసు స్టేషన్ లో పిసి .నెంబరు. 6448 లిఖిత పూర్వకమైన సంచారం దాఖలు చేశాడు, తను క్రైమ్ బీట్ పెట్రోలింగ్ వీధుల్లో బేగం పేట్ పోలీసు స్టేషన్ పరిధిలోని శ్యామ్ లాల్ బిల్డింగ్స్ ప్రాంతంలో యల్ .డబ్ల్యు-2 హెచ్ జి 5883తో కలసి 2006 ఆగష్టు 25, 26 తేదీల మధ్యలో తెల్లవారు జామున సుమారు 3.00 గంటల సమయంలో ధనియాల గుట్ట ప్రాంతం వైపు వెళ్తుండగా రోడ్డు పక్కన రక్తపు మడుగులో ఓ గుర్తు తెలియని పురుషుని మృత దేహం కనిపించింది. పరీక్షించి చూడగా గ్రానైట్ రాళ్లలో బాడితుడు –మృతుడి తలపై , ముఖంపై ఛిద్రమయ్యేలా దేహం పక్కనే గ్రానైట్ రాళ్లు కనిపించాయి .మృతుని తల దగ్గర రక్తం మడుగు కట్టింది

ఇంకా సమీపంలోనే ఉన్న రాళ్లపైన చిందిన రక్తపు మరకలున్నాయి.మరి పరిశీలనగా చూసిన తర్వాత, మృతుడు హిందువని గుర్తించాము .మృతదేహం సమీపంలోనే ఖాళీ సారా ప్యాకెట్లు కనిపించాయి.సంఘటనా స్థలానికి వంద మీటర్ల దూరంలో ఉన్న రామ్ లాల్ బిల్డి ంగ్స్ తాతాచారి కాలనీలో గుడిసెల్లో నివశించే వాళ్లను విచారించగా వాళ్లు తెలిపిన వివరాల మేరకు, కొందరు వ్యక్తులు రాత్రి 1.00 ప్రాంతంలో ఆటోలో ధనియాల గుట్టవైపు వెళ్ళినట్టు గాను , ఇరవై నిమిషాల తర్వాత ఆటో తిరిగి వెనక్కి వచ్చినట్టు గాను , మరియు ధనియాల గుట్ట వైపు నుంచి వాళ్లకి హాహాకారాలు వినిపించాయని, ఇలా పలు అంశాలు వెలుగు చూశాయి . ఫిర్యాది మృతుడి శరీరానికి సంబంధించి వర్ణనాత్మక వివరణలు ఇవ్వడంతో పాటు మృతదేహం పైన ఉన్న దుస్తులు ఇంకా గుర్తింపు చిహ్నాలు వివరించారు. వాళ్లు ఇచ్చిన సమాచారం మేరకు భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 302 కింద క్రైమ్ నెంబరు.300/2006 నమోదు చేయడం జరిగింది.

2.2. మృతుడి ఫోటోతో సహా ఇచ్చిన పత్రికా వివరణ వార్తా పత్రికలలో ముద్రితమయ్యాయి. వాటిని చూడ్డంతోటే మృతుని రక్తసంబంధము పొలిసులతో 26-08-2006న ఇంటి నుంచి వెళ్లిన మిస్టర్ సతీష్ అలియాస్ చిన్న తిరిగి రాలేదని , తన ఆటో నెంబరు . ఏపి28 డబ్ల్యు9994తో సహ అతను కనిపించ లేదని వివరించారు .వాళ్లు అతని కోసం వెతుకుతుండగా, ఆటో హైదరాబాద్ మూసాపేటలోని భారత్ నగర్ లో శ్రీ రాములు థియేటర్ వద్ద కనిపించింది.హైదరాబాద్, మూసాపేటలోని శ్రీ రాములు థియేటర్ ఎదురుగా ఉండే సాయి లీలా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లోని ఉద్యోగి

యన్. జనార్ధక అనే సాక్షి సాక్షులలో ఒకరైన యన్ .జనార్ధన్ విషయం తెలియజేస్తూ 25/26-08-2006 మధ్య సుమారు రాత్రి 00.15 గంటల సమయంలో ఏపీ 28 డబ్ల్యు9994 నెంబరు ఆటో మితిమీరిన వేగంతో వచ్చి ఏపీ 28వి 7709 నెంబరు గల నిలిపి ఉన్న ఆటోను డీకొట్టడంతో ఆ ఆటో దెబ్బతింది. దాంతో ఆటో డ్రైవర్లు ఇద్దరూ తీవ్ర స్థాయిలో గొడవ పడుతుండగా ఏపీ 28వి 7709 నంబరు గల డ్రైవరు అక్కడకి వచ్చాడు మరియు ఏపీ 28వి7709 ఇంకా ఏపీ 28 డబ్ల్యూ 282 డ్రైవర్లు మరో ఆటో డ్రైవరు పైన దాడి చేసి దెబ్బ తిన్న ఆటోను అక్కడే వదిలి అతన్ని బలవంతాన ఏపీ 28వి7709 నెంబరు గల ఆటోలో ఎక్కించి ఫతేనగర్ వైపు తీసుకెళ్లారు . యల్ డబ్ల్యు 10గా చూపబడిన ఆటో నెంబరు ఏపీ 28డబ్ల్యు9994 యజమాని కె . శివ ఆటో నంబర్లు ద్వారా ఆటో డ్రైవరులు మైఖేల్ గాను , జీవన్ గాను మరియు సంతోష్ గాను గుర్తించి ఏపీ 28డబ్ల్యు 9994 నెంబరు గల తన ఆటోను బాడితుడు –మృతుడు సతీష్ కు అద్దెకు తిప్పుకోడానికి ఇచ్చానని పేర్కొన్నాడు.సాక్షులు – సురేష్, మహమ్మద్ జహాంగీర్ మరియు కె . శివ, ఎల్ డబ్ల్యులు 8 నుంచి 10 వరకు ఎ 1 మరియు ఎ 2ల ప్రమేయం ఉండవచ్చ ంటూ అనుమానాలను వ్యక్తం చేశారు . బహుశా బాధితుడు – మృతుని వాళ్లు చంపేస్తుంటారని అనుమానించారు .మహమ్మద్ అహ్మద్ ఖాన్ మసూమ్ అలియాస్ మాసుమ్ అనే పేరు గల యల్ . డబ్ల్యు.5గా పేర్కొన్న మరో సాక్షిని ఇన్ స్పెక్టర్ విచారించి సాక్ష్యాన్ని నమోదు చేశాడు .ఆ వ్యక్తి సాక్ష్యం చెబుతూ 25/8/2006న తను నిందిత వ్యక్తిని ఆటో నెంబరు. ఏపీ28వి7709లో బాధితుడు – మృతుడితో పాటు ధనియాల గుట్టకు అనుసరించానని ,

వాళ్లు బాధితుడు –మృతుడిని హత్య చేయాలని పథక రచనా వివరాలను పేర్కొనగా తను అందుకు నిరాకరిస్తూ సర్ది చెప్పేందుకు ప్రయత్నం చేయడంతో తనను అక్కడ్నుంచి వెళ్లిపోవాల్సిందని వాళ్లు కోరడంతో తను వెళ్లి పోయానని , ఆ తర్వాత బాధితుడు –మృతుడిని నిందితులు బండ రాళ్లతో మోది హత మార్చారని తెలిసింది . మహమ్మద్ అహ్మద్ మాసూమ్ అలియాస్ మసూమ్ ఎల్ డబ్ల్యు .5 స్టేట్ మెంట్ ను నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి) 164 కింద మేజిస్ట్రేట్ నమోదు చేశారని , ఏపీ28 డబ్ల్యు282 మరియు ఏపీ 28వి7709 నంబర్లు గల ఆటో యాజమానుల వాంగ్మూలాలను (స్టేట్ మెంట్లు ) తను (ఇన్ స్పెక్టర్ ) నమోదు చేశానని మరియు వాళ్లు జీవన్ మరియు మైఖేల్ ను తమ డ్రైవర్లుగా పేర్కొన్నారు. ఇన్ స్పెక్టర్ చార్జ్ షీట్లో తను నిందితుల్ని పట్టుకునే ప్రయత్నం చేశాడని కానీ ఆ ఇద్దరు వ్యక్తులు సంఘటన జరిగిన నాటి నుంచే పారి పోయినట్టుగా వివరి ంచారు.తనకు అందిన విశ్వసనీయ సంచారం మేరకు, 06-09-2006న సాయంత్రం 4.30 గంటలకు తను తన పరివారంతో కలిసి ఎ1 మరియు ఎ2ను యస్. ఆర్ నగర్ ఆటో స్టాండ్ లో అదుపులోనికి తీసుకుని వాళ్లని బేగం పేట్ పోలీసు స్టేషన్ కు తూసుకువచ్చి వాళ్లని ప్రశ్నించటంతో ఇద్దరు నిందితులు సయ్యద్ జహాంగీర్ ఎ 3తో కలసి తామే నేరం చేసినట్టుగా అంగీకరించారు . ఇన్ స్పెక్టర్ మధ్యవర్తులకు సంపాదించే , నిందితుల అపరాధంగీ కార సహితమైన స్వాధీన పంచనామా నమోదు చేసి నేరం చేయడానికి ఉపయోగించిన ఏపీ 28వి7709 నెంబరు గల ఆటోను ముఖ్య సాక్ష్యంగా స్వాధీన పర్చుకున్నారు.

2.3. ఎ1 మరియు ఎ 2ల అపరాధంగీ కారాన్ననుసారించి వాళ్లు పోలీసుల్ని మరియు

పంచనామా సాక్షులను మొదటి మూసాపేట భారత్ నగర్ లోని శ్రీ రాములు థియేటర్ ముందున్న సంఘటనా స్థలానికి తీసుకు వెళ్లారు . అక్కడి నుంచి ఇందిరా గాంధీపురంలోని ఎ 3 ఇంటికి తీసుకు వెళ్లారు. పొలీసులు ఎ 3ను ఇంట్లో అదుపులోనికి తీసుకున్నారు .అక్కడి నుంచి , ఎ1, ఎ2, ఎ3, పోలీసుల్ని ధనియాల గుట్టకు తీసుకువెళ్లి బాధితుడు – మృతుడిని హత్య చేసిన ప్రదేశాన్ని చూపించారు.తర్వాత ఇన్ స్పెక్టర్ ఎ 1, ఎ2, ఎ3లను అరెస్ట్ చేశారు .ఆయన ఎ 3 అపరాధాంగీకారాన్ని అదే పంచనామా సాక్షుల సమక్షంలో నమోదు చేసి వాళ్లని కోర్టులో ప్రవేశ

2.4. దర్యాప్తు పూర్తవ గానే ఎ 1, ఎ2 మరియు 3ఎల పైన భారతీయ శిక్షాస్మృతి (ఐపిలసీ) సెక్షన్ 302 రెడ్ విత్ 34 కింద అభియోగ పత్రం (చార్జ్ షీట్ ) దాఖలు చేయడమైంది.దర్యాప్తు ఇంకా సేకరించిన సాక్ష్యాధారాల ఆధారంగా 25/26.08.2006 రాత్రి ఎ 1 తన ఆటో రిక్షా నెంబర్ ఏపీ 28 డబ్ల్యు.282ను మితిమీరిన వేగంతో నిర్లక్ష్యంగా నడిపి హైదరబాద్ , మూసాపేట్, భారత్ నాగర్లోని శ్రీ రాములు థియేటర్ ముందు నిలిపి ఉన్న బాదితుడు – మృతుని ఆటో నం.ఏపీ28డబ్ల్యు.9994 ఢీ కొట్టి దాన్ని ధ్వంసం చేసినట్టుగా నిరూపియతమైంది .దాంతో బాధితుడు – మృతుని మధ్య మాటా మాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది . ఎ1 ఆటో రిక్షా విండ్ గ్లాస్ ను ధ్వంసం చేశాడు . ఈ లోగా అక్కడికి వచ్చిన ఎ 2 ఎ1తో కలసి బాధితుడు –మృతుడి పైన దాడి చేసి తీవ్రంగా కొట్టడంతో బాధితుడు – మృతుడు అపస్మారక స్థితికి చేరుకున్నాడు.

అప్పుడు ఎ 1 మరియు ఎ 2 బాధితుడు – మృతుడిని తొలగించుకోవాలని నిర్ణయించుకుని అతన్ని బలవంతంగా వాళ్ల ఆటో నెంబరు . ఏపీ28వి 7709లోకి ఎక్కించి ఫతేనగరుకు తీసుకువెళ్లి , అక్కణ్ణించి, వాళ్ళు ముందే ప్రణాళిక వేసుకునన్ సయ్యద్ జహాంగీర్ ఎ 3 ఇంకామిస్టర్ మసూమ్ ఎల్డబ్ల్యు.5లను పిలిపించి ఆటోలో ఎక్కించుకునారు. అంతా కలసి అదే ఆటోలో బేగం పేట్ పరిధిలోని ధనియాల గుట్ట సమీపంలో నిర్మానుష్య ప్రాంతానికి చేరుకున్నారు .ఆ ప్రాంతానికి చేరుకో గానే మాసుమ్ – ఎల్డబ్ల్యు–5 మృతుడిని హత్య చేయాలని నిర్ణయించుకున్న నిందితులలో చేతులు కలపడానికి నిరాకరించటం మరియు ఎ 1 మరియు ఎ 3 అతను చేసిన విజ్ఞప్తిని తిరస్కరించడంతో అతను వాళ్లను విడిచి అక్కడి నుంచి వెళ్లిపోయాడు .వాళ్లు బాధితుడు – మృతుడిని ఆటో రిక్షాలో ంచి కిందకు లాగి ధనియాల గుట్టలో ఉన్న నిర్మానుష్య ప్రాంతనికి తీసుకు వెళ్లి అతడి తలపై ముఖంపై బండరాయితో దాడి చేసి చంపి అతను చనిపోయడని నిర్ధారించుకుని అక్కడి నుంచి పరారయ్యారు .ఆ విధంగా, నిందితులు 1, 2 మరియు 3 సమష్టి ఉద్దేశంతో బాధితుడు–మృతుడిని బండ రాళ్లతో మోది పైన పేర్కొన్న నేరం చేశారు.

2.5. సదరు నేరం విచారణ నిమిత్తం (కాగ్నిజెన్స్ ) పదకొండో) అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ సికింద్రాబాద్ పరిగణనలోకి తీసుకుని దాన్ని పి .ఆర్.సి. నెంబరు.15/2007గా నమోదు చేసి మెట్రోపాలిటన్ సెషన్స్ డివిజన్ , హైదరాబాదుకు పంపడం జరిగింది.మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కేసును హైదరబాదులోని మూడో అదనపు మెట్రోపాలిటన్

సెషన్స్ జడ్జికి పంపిచారు . మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఆదేశాల నేపథ్యంలో మూడో అదనపు మెట్రో పాలిటన్ సెషన్స్ జడ్జి ఎ 1, ఎ2 మరియు ఎ 3ల పైన భారతీయ శిక్షాస్మృతి (ఐపిరసి) లోని సెక్షన్ 302 రెడ్ విత్ సెక్షన్ 34 కింద నేరాలకు గాను అభియోగాలు నమోదు చేశారు . వాళ్లు నేరం చేయలేదని అభ్యర్ధించడంతో, ట్రయల్ కొనసాగించారు.

2.6. ప్రాసిక్యూషన్ తరపున సాక్షులుగా పి .డబ్ల్యూలు 1 నుంచి 18 వరకు నమోదు చేశారు మరియు దస్త్రాలను ఎగ్జిబిట్లు పి1 నుంచి పి15 మరియు యామ్ ఓలు 1 నుంచి 6 వరకు గుర్తు వేయడం జరిగింది పి .డబ్ల్యు.9 వాంగ్మూలంలోని నేరశిక్షాస్మృతి (సిఆర్‌పిసి)లోని సెక్షన్ 161కి సంబంధించిన భాగాన్ని ఎక్స్ .డి.1ను డిఫెన్స్ తరపున (ప్రతివాదం దిశగా ) గుర్తు వేయబడింది.ప్రాసిక్యూషన్ తరపున సాక్ష్యం ముగిసిన తర్వాత నిందితులను నేర శిక్షాస్మృతి లోని సెక్షన్ 313 కింద ఆరోపణల సారాంశాన్ని వాళ్ల ముందు ఉంచి విచారించారు .విద్యావంతుడైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలను మరియు విద్యావంతుడైన డిఫెన్స్ కౌన్సిల్ వాదనలను అలకించి, మౌఖిక, లిఖిత ఇంకా రికార్డులోని ముఖ్యమైన సాక్ష్యాధారాలను పరిశీలించిన తర్వాత , ట్రయల్ కోర్టు ఎ2, ఎ3లను విడుదల చేస్తూ ఎ 1ను భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) లోని 304-I కింద దోషిగా ప్రకటిస్తూ 8 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2000/- జరిమానా విధిస్తూ పైన చెప్పిన విధంగా తీర్పు ఇచ్చింది.

2.7. సదరు దోష నిరాధారణకు మరియు విధించిన శిక్షకు వ్యాధితుడై అప్పీలుదారు – ఎ1 ఈ అప్పీలు దాఖలు చేశాడు . నిందితులందరి పైన ఒకే రకమైన సాక్ష్యం నివేదించినప్పుడు సంశయలబ్ధి ఇతర నిందితులకు వర్తింపజేసినప్పుడు అప్పీలుదారుడు ఎ 1కు కూడా దాన్ని వర్తింపజేయడంలో ట్రయల్ కోర్టు విఫలమైందని అప్పీలు దారుడు వివరించాడు .ఇంతే కాదు , పి.డబ్ల్యూలు.5 మరియు 13 సాక్ష్యాల ఆధారంగా ట్రయల్ కోర్టు అదే ప్రాతిపదికన అప్పీలుదారుడిని దోషిగా నిర్ధారించింది .పి.డబ్ల్యు–5 ప్రాసిక్యూషన్ కేసు సమర్ధించలేదని మరియు తనని పోలీసు స్టేషనులో 3 నుంచి5 రోజుల పాటు నిర్బంధించి కోర్టులో అబద్ధపు సాక్ష్యం ఎలా చెప్పాలో తనకు బోధించి ఆ తర్వాత నిందారోపణ నిమిత్తం తనను వేలెత్తి చూపినా తను మాత్రం సాక్షి గానే పరిగణించబడతాడనే హామీ మీద విడిచి పెట్టిన విషయాన్ని పరిశీలించడంలో ట్రయల్ కోర్టు విఫలమయిందని అప్పీలుదారు వివరించాడు .ఆ ప్రకారం దిగువ కోర్టు వెలువరించిన తీర్పు వాస్తవాలను తప్పుగా విలువకట్టి గ్రహింపు చేయడానికి సహించింది .పి.డబ్ల్యు–13 నిజం చెప్పాలంటే ఓ స్టాక్ విట్నెస్ ప్రాసిక్యూషన్ అనుకూల సాక్షి ) చట్ట ప్రకారం అనుమతించదగని నిందితుల అపరాధంగీకార సాక్ష్యాలను అతను పంచనామా సాక్షిఏంఒస్ నిందితుల ఆదేశ ప్రకారం స్వాధీన పర్చుకున్నవి కావన్న విషయం కోర్టు పరిశీలించలేదు.

పి.డబ్ల్యు.13 సాక్ష్యం ప్రకారం బండరాయి ఇంకా ఆటో రిక్షా ముందే పోలీసు స్టేషన్లో ఉన్నాయని మరియు వాటికి నేరంతో గాని నిందితునితో గాని సంబంధమున్నట్టుగా నిరూపణ కాలేదు .సాక్షులెవరు సంఘటనకు కారణం వివరించలేదు .నిందితుడు నేరం చేశాడన్న దానికి బలమైన మరియు విశ్వసించ దగ్గ సాక్ష్యాన్ని ప్రాసిక్యూషన్ ప్రవేశ లేకపోయింది , ముఖ్యంగా ఏ 1కి విరుద్ధంగా.ప్రాసిక్యూషన్ కేసు పూర్తిగా 'పరిస్థితుల దృష్ట్యా సాక్ష్యం ' (సర్కమ్ స్టాన్షియల్ ఎవిడెన్స్ ) మీద ఆధారపడింది మరియు సహజ న్యాయ సూత్రాల ప్రకారం , వరుసగా సాగిపోయే సంఘటనల గొలుసులోని ఒక్కొక్క కొక్కెం ఇతర కొక్కెంతో జోడించబడాలి .ప్రస్తుత కేసులో, నిందితుని నేరం వైపు వేలెత్తి చూపేందుకు క్రమమైన పరిస్థితుల గొలుసు ఏర్పడలేదు .చట్టం గురించి సరియైన చర్చ లేకుండా ట్రయల్ కోర్టు నిందితుదిని దోషిగా తేల్చడాన్ని సమర్థించడం జరిగింది , ఆ కారణంగా అప్పీలు అనుమతించాల్సిందిగా కోరారు.

3. అప్పీలుదారుడు-ఏ1 తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలు మరియు విద్యావంతుడైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలను విన్నాము.

**4.** అప్పీలుదారుడు –ఏ1 తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ 17-11-2021 నుంచి ఏ 1 జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడని , దాంతో ఈ కోర్టు శిక్ష నిలుపుదలను రద్దు చేసి అతనిపైన నాన్ - బెయిలబుల్ వారెంట్ జారీ చేసిందని ,అయితే అప్పీలుదారుడి తరపున వాదనలు వినిపించాల్సిన మునుపటి న్యాయవాది కాలం చేయడంతో అతను విషయాన్ని కోర్టుకు

నివేదించ లేకపోయాడని వివరించారు .కోర్టు ముందున్న ప్రొసీడింగుల గురించి అప్పీలుదారుడికి (పిటిషన్ దారుడికి ) తెలియకపోవడంతో అతను అప్పటి నుంచి జ్యుడీషియల్ కస్టడీ లోనే ఉన్నాడని అంటూ అప్పీలు గ్రౌండ్స్ లో పేర్కొన్న ప్రకారం వాదనలు వినిపిస్తూ పర్వతం పెంటయ్య మరియు ఇతరులు వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (2019(1) ఎయల్ డి (క్రిమినల్) 821 (టియస్) కేసులో ఈ కోర్టు వెలువరించిన తీర్పును ఆధారంగా పేర్కొనారు.

5. విద్యావంతుడైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ట్రయల్ కోర్టు తీర్పును సమర్ధిస్తూ బాధితుడు–మృతుడిని ఎ 1, ఎ2, ఎ3 లతో కూడి ఉండగా పి .డబ్ల్యు.5 చివరి సారిగా చూశాడని మరియు పి .డబ్ల్యు–5 సాక్ష్యం ఇంకా పి .డబ్ల్యు–13గా వాంగ్మూలము ఇచ్చిన పంచనామా సాక్షి ఆధారంగా ట్రయల్ కోర్టు దోషిగా తేల్చిందని , అది కూడా సహేతుకమైన కారణాల నాధారంగా చేసుకొని అని అభ్యర్ధిస్తూ అప్పీలును కొట్టివేయాల్సిందిగా కోరారు.

6. ఇక ఇప్పుడు అప్పీలు దారుడు –ఎ1 ను దోషిగా ప్రకటించి భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 304–I కింద శిక్ష విధించడంలో ట్రయల్ కోర్టు తీర్పు సమర్ధనియమా లేక ఈ కోర్టు కలగజేసుకోవాల్సిన అవసరం ఉందా అన్నది వివాదాంశం.

7. ప్రాసిక్యూషన్ సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించాము . పి.డబ్ల్యు–1 బేగమ్ పేట్ పోలీసు స్టేషనులో పోలీసు కానిస్టేబుల్ నంబరు .6448 అతను ఫిర్యాదిఅతను హోం గార్డు సైదిరెడ్డితో కలసి పెట్రోలింగ్ డ్యూటీలో ఉండగా నెత్తు రోదుతున్న గాయాలతో బాధితుడి మృతదేహం ధనియాల

గుట్టలో రోడ్డు పక్కన పడి ఉండగా గమనించినట్టుగా వాంగ్మూలంలో పేర్కొన్నాడు .పి.డబ్ల్యు–2గా హోంగార్డు వాంగ్మూలం నమోదు చేశారు. పి.డబ్ల్యు.2 కూడా పి.డబ్ల్యు–1 సాక్ష్యం చెప్పినట్టు గానే తన వాంగ్మూలంలో పేర్కొన్నాడు.

8. మృతుని తండ్రి పి .డబ్ల్యు–3 సాక్ష్యం చెబుతూ కనిపించని తన కొడుకు గురించి వివరించాడు. తన కొడుకు 11 నెలలు క్రితం ఆటో రిక్షాతో ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని , అతని కోసం చుట్టూ ప్రక్కల వెతి కామని , రెండో రోజు అతని ఆటోను శశికళ థియేటర్ దగ్గర చెడిపోయిన స్థితిలో చూశామని, వార్తా పత్రికలలో పోటో చూసిన తర్వాత మృతుని మరణ విషయం తెలిసి పోలీసు స్టేషనుకు వెళ్లామని , అక్కడి నుంచి సికింద్రాబాదులోని గాంధీ ఆసుపత్రి మార్చురీలో తన కుమారుడిని గుర్తు పట్టడం జరిగిందని వివరించాడు. అతను వాంగ్మూలంలో తను కొద్మరూ ఆటో రిక్షా వాలాలను విచారించగా ముగ్గురు వ్యక్తులు తన కుమారుడి ఆటోను ఏక్సిడెంట్ చేసి తన కుమారుడిని కొట్టినట్టుగా తెలిపారని వివరించాడు .అయితే సదరు వివరాలు తెలిపిన ఆటో రిక్షా వాలాల వివరాలు మాత్రం సాక్షి వెల్లడించ లేదు.

9. మృతుని పెద్ద న్నయ్య పి.డబ్ల్యు–4 గా విచారించారు.

అతని సాక్ష్యం కూడా మృతుదిని గుర్తించడం మేరకే పరిమితమైంది.

10. మహమ్మద్ అహ్మద్ ఖాన్ మాసూద్ పి .డబ్ల్యు–5 స్వతంత్ర సాక్షి (కీలక సాక్షి) ఎ1, ఎ2 ఎ3 లతో మృతుడు కలసి ఉండటాన్ని చివరిసారిగా చూశాడు.అతను వాంగ్మూలంలో ఈ విధంగా

వివరించాడు, తను 25-08-2006 రాత్రి సయ్యద్ జహాంగీర్ ఎ 3 ఇంటికి డిన్నర్కి వెళ్లాడు .. ఎ1, ఎ2లు ఆటో రీక్షలో అక్కడికి వచ్చి ఎ 3ని వాళ్లతో రమ్మనమన్నారు. వాళ్లు ధనియాల గుట్ట ప్రాంతానికి వెళ్లారు.జీవన్ ఎ2 ఆటోను నడిపాడు. ఆటోలో మరో వ్యక్తి వుడడం గంణించి అతని గురించి అడగగా అతను తమ స్నేహితుడని, అతను కూడా ఆటో డ్రైవరేనని ఎ1 మరియు ఎ2 తనతో చెప్పారు.ఏ1, ఏ2, ఏ3లతో సహ ఆ ఐదు మంది వ్యక్తులు ధనియాల గుట్ట వద్ద ఉన్న వాటర్ పైపు దగ్గర కూర్చున్నారు.ఎ1, ఎ2, ఎ3, మరో వ్యక్తి కలసి ఎ 1, ఎ2 తమతో తీసుకువచ్చిన 'ఒరిజనల్ చాయిస్' (బ్రాండ్ పేరు) మద్యం సేవించారు .తాము మరో వ్యక్తిని చంపాలని నిర్ణయించు కున్నట్టుగా ఎ 1, ఎ2 తనతో రహస్యంగా అన్నారు. అందుకు తను అభ్యంతరం చెప్పాడు .తను నీళ్లు తీసుకువస్తానని చెప్తూ అక్కడి వెళ్లి పోయి మళ్లీ తిరిగి అక్కడికి వెళ్లలేదు. రెండ్రోజుల తర్వాత ఎ1, ఎ2 లు తమతో పాటు తీసుకొచ్చిన వ్యక్తిని హత్య చేశారని తెలిసింది .ఎ1 ఎ2 ఎ3 లు బాధితుడు - మృతుడి పైన దాడికి పాల్పడ్డం తను చూడలేదు. ఆ విషయన్ని తను వాళ్లని అడగడం గాని లేదా ఏం జరిగిందో వాళ్లు తనకు చెప్పడం గాని జరగలేదు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అతడిని ప్రతికూల సాక్షిగా (హోస్టైల్) ప్రకటించారు. తను ఎ1, ఎ2, ఎ3తో సహ ఇతర వ్యక్తులు నలుగురితో కలిసి 25-08-2006 రాత్రి సుమారు ఒమతి గంట ప్రాంతంలో ఏపి,28వి7709 నంబరు గల ఆటోలో ధనియాల గుట్టకు వెళ్ళినట్టు , ఎ2 ఆటోను డ్రైవ్ చేసినట్టు గాను అతను క్రాస్ – ఎగ్జామినేషనులో అంగీకరించాడు.

కానీ ఎగ్జిబిట్ పి 2 లో ఉన్నట్లుగా సంఘటన స్థలికి చేరుకోగానే ఎ 1 ఎ2 ఎ3లు బాధితుడు –మృతుడు అపస్మారక స్థితిలో ఉన్నాడన్న విషయాన్ని తను పోలీసులతో అన్నట్టుగా ఖండించాడు .ఆ మర్నాడు . తను జహంగీర్ ఎ 3 ఇంటికి వెళ్లినప్పుడు ఆ రాత్రి వాళ్లు బాధితుడు —మృతుడిని చంపినట్టుగా చెప్పారని, ఎగ్జిబిట్ పి 3లో ఉన్నట్టుగా , తను పోలీసులకిచ్చిన వాగ్మూలంలో అన్నట్టుగా ఖండించాడు.తన 164 స్టేట్ మెంట్ మేజిస్ట్రేట్ నమోదు చేసినట్టుగా అతను అంగీకరించాడు.

11. డిఫెన్స్ కౌన్సిల్ కొనసాగించిన క్రాస్ – ఎగ్జానిమినేషనులో 25–08–2006 తేదీకి 5 రోజులు తర్వాత పోలీసులు తనని పోలీసు స్టేషన్ కి తీసుకు వెళ్లరాని, అప్పుడు తను అక్కడ ఎ1, ఎ2, ఎ3లను చూసినట్టు గాను, తనని సుమారు 2 లేక 3 రోజులు పాటు పోలీసు స్టేషన్ లోనే ఉంచినట్టుగా పి.డబ్ల్యూ.5 అంగీకరించాడు.తాను 164 సిఆర్పిసి స్టేట్ మెంట్ లో పోలీసులు చెప్పమన్న విధంగా చెప్పినట్టుగా వివరించాడు .డిఫెన్స్ కౌన్సిల్ కొనసాగించిన క్రాస్ ఎగ్జామినేషన్లో పి .డబ్ల్యు.5, తనను పోలీసులు సుమూరు 8 రోజులపాటు అక్రమ నిర్బంధంలో ఉంచినట్టుగా వెల్లడించాడు .నేరం జరిగడానికి ముందు ఎ1, ఎ2 లు ఎవరో తనకు తెలియదన్నాడు.

12. పి.డబ్ల్యు.6 ధనియాల గుట్ట దగ్గరున్న గుడిసెలో నివసిస్తున్న సాక్షి . కొందరు వ్యక్తులు ఆటో రిక్షాలో ధనియాల గుట్ట వైపు వెళ్లడం తను గమనించానని మరియు తనకి వ్యక్తి ఎవరో చేసిన హాహాకారాలు వినిపించాయని తను పోలీసులకు ఇచ్చిన వా ంగ్మూలంలో పేర్కొన్నాడు.ఈ సాక్షి ప్రతి కూల సాక్షిగా (హోస్టైల్ గా ) మారి తను ఏది కూడా గమనించలేదని మరియు ఎగ్జిబిట్ పి .4లో

వివరించినట్టుగా తను ఆటో రిక్షా శబ్ధాలు విన్నాని మరియు కొందరు వ్యక్తులు ఆటోలో ధనియాల గుట్ట వైపు వెళ్ళినట్టుగా తను పోలీసుల ఎదుట వాంగ్మూలంలో పేర్కొన్న విషయాన్ని ఖండించాడు . పి.డబ్ల్యులు.7, 8 మరియు 9 వరుస క్రమంలో ఏపీ 29 డబ్ల్యు9994, ఏపీ282 మరియు ఏపీ287వి7709 నెంబర్లున్న ఆటోల యజమానులు.

13. పి.డబ్ల్యు.7 వాగ్మూలంలో గణేష్ పండగ రెండ్రోజుల ముందు బాధితుడు – మృతుడు ఏపీ 29 డబ్ల్యు9994 నంబరు గల తన ఆటోను కిరాయికి తీసుకవెల్లి మళ్లీ తిరిగివ్వలేదని , తన ఆటో రిక్షా మూసాపేట దగ్గర ఉన్న సిగ్నల్ సమీపంలో దెబ్బతిని నిలిపి ఉందని తెలిపి బాడితుడు – మృతుడి తండ్రితో కలసి అక్కడకి వెళ్లి ఆటో రిక్షాను తేల్చుకున్నట్లుగా తెలిపాడు.

14. పి.డబ్ల్యు8 తన వాంగ్మూలంలో జీవన్ ఎ 2 తన ఆటోరిక్షాను 258-08-2006 రాత్రి బాడుగకు తీసుకున్నాడని , తన ఆటో రిక్షాను అతను రాత్రిళ్లు బాడుగకు తీసుకుని నడుపుకుని మర్నాడు ఉదయం 8 గంటలకు తిరిగి ఇచ్చేవాడని , అలాంటిదిఎ2 తన ఆటో రిక్షాను 26-08-2006న ఉదయం 8 గంటలకు రోజు మాదిరిగా తిరిగివ్వలేదని, తన ఆటో శ్రీ రాములు ధియేటర్ వద్ద ఎక్కిండెంట్ కు గురాయిన విషయం షన్ను అనే పేరు గల ఆటో డ్రైవరు చెప్పగా తెలిసి వెళ్లి తన ఆటో దెబ్బతినడం గమనించానని, అసలు సంగతేమిటో కనుక్కుందామని తను ఎ2 ఇంటికి వెళ్తే ఎ2 ఇంట్లో లేదని, ఎ2 సోదరుల ఆటోను తీసుకువెళ్లి బాగు చేయించుకోమని చెప్పారు . ఇంకా ఎ 2 ఊరు వెళ్లినట్టుగా అతని కుటుంబసభ్యుల వెల్లడించినట్టుగా పేర్కొన్నాడు.

15. పి.డబ్ల్యు.9 తన వాంగ్మూలంలో ఈ విధంగా వివారించాడు , తన ఆటో నెంబరు.ఏపీ.28వి7709 25-08-2006 తేదీ సాయంత్రం సుమారు 7.00 గంటల ప్రాంతంలోకిరాయికి తీసుకున్నాడని కానీ మర్నాడు ఉదయం తిరిగి ఇవ్వలేదని , 4, 5 రోజుల తర్వాత తన ఆటో రిక్షా బేగమ్ పేట్ పోలీసు స్టేషనులో ఉన్నట్టుగా తెలిసిందని . దాంతో తను పోలీసులను అడగడంతో తన పోటో హత్య నేరంలో ఇరుక్కుందని పోలీసులు తెలిపారు.ఏవిధంగా తన ఆటో హత్య నేరంలో చిక్కుకుందో తనకు తెలియదని మరియు తను ఎ 1, ఎ2, ఎ3లను పోలీసు స్టేషన్ లో చూడలేదని వెల్లడించాడు . ఈ విషయం సాక్షి క్రాస్ ఎగ్జామినేషన్ లో ఎగ్జిబిట్ డి -1 గా గుర్తించబడింది.తన ఆటోను జీవన్ (ఎ2) కిరాయికి తీసుకున్నాడని తను పోలీసులకు చెప్పిన విషయాన్ని ఖండించాడు.సదరు విషయం ఎగ్జిబిట్ డి -1 గా గుర్తించబడింది.తను చీఫ్ ఎగ్జామేనిషన్ లో చెప్పిన ప్రకారం తన ఆటో కిరాయికి తీసుకున్నది ఎ 1 అని కానీ ఎగ్జిబిట్ డి -1 ప్రకారం గనక చూసినట్లయితే అతను తన ఆటో ను ఎ2 కిరాయికి తీసుకున్నట్లుగా చెప్పాడు.

16. మృతుని శవ పరీక్ష (పోస్ట్ మార్టం ) నిర్వహించిన డాక్టర్ పి .డబ్ల్యు.10 సాక్ష్యం చెబుతూ మరణానికి ముందు బాడితుడు - మృతుడు శరీరం పైన 13 గాయాలున్నాయని, తలకు గాయమైన కారణంగా అతను మరణించాడని ధృవీకరించారు .శవ పరీక్ష జరపడానికి సుమారు 12 నుంచి 24 గంటల నడుమ మరణం సంభవించినట్టుగా మరణ సమయం నమోదు చేశారు.

17. పి.డబ్ల్యు.11 నేరదృశ్య –సహిత–స్వాధీన పంచనామా మరియు చిత్తుగా

రూపిందించిన సంఘటనా స్థలికి సంబంధించిన పంచనామా సాక్షి .అతను సాక్ష్యం చెబుతూ గణేశ్ పండగ రోజు మధ్యాహ్నం 12.00 గంటలకు తను మల్లయ్య (యల్.డబ్ల్యు.14) ధనియాల గుట్ట ప్రాంతం వైపు ఉన్నామని మరియు పోలీసులు నేరదృశ్యాన్ని పరిశీలించారని ఇంకా నెత్తురు మారకలున్న రాళ్లు , నెత్తురు మరకలున్న మన్ను , కంట్రోల్డ్ అర్త్ , నెత్తురు మరకలున్న జేబురుమాలు పంచనా మాలో స్వాధీన పర్చుకుని నేర దృశ్యానికి సంబంధించిన ఫ్రేమ్ వర్క్ వాళ్ల సంక్షంలో తయారు చేసినట్టుగా వివరించాడు.

18. పి.డబ్ల్యు.12 సికింద్రబాద్ గాంధీ ఆసుపత్రి మార్చురీలోని మృతదేహం శవ పరీక్ష జరిపిన పంచనామా సాక్షి .అతను వాగ్మూలంలో తను శవ పరీక్ష జరిపిన సమయంలో శరీరంలోని గయాలను పరిశీలించాడని మరియు పోలీసులు శవ పరీక్ష పంచనామా తయారు చేశారని , ఇతర సాక్షులతో పాటు తను కూడా దాని పైన సంతకం చేశాడని మరియు పంచనామా సమయంలో మృతుని ప్యాంటు, షర్టు ఇంకా బనీను స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నాడు.

19. పి.డబ్ల్యు.13 ఏ1, ఏ2, ఏ3ల స్వచ్ఛంధ నేరాంగీకార - సహితమైన — స్వాధీన పంచనామా.పి.డబ్ల్యు-13 తన వాంగ్మూలంలో 2006 సెప్టెంబర్ 5 లేక అన తన స్నేహితుడైన ప్రకాష్ తో కలసి సాయంత్రం సుమారు 5.30, 6.00 గంటల ప్రాంతంలో పని మీద బేగం పేట్ పోలీసు స్టేషన్ కు వెళ్లరాని , అక్కడుండే ఇన్ స్పెక్టర్ తమను పంచనామా సాక్షులుగా ఉండాల్సిందిగా కొరాడు . ఎ1,

ఎ2, ఎ3లు పోలీసు కస్టడీలో ఉండడం మూలాన తాము వాళ్లని చూశామని , పోలీసులు ఆదేశించడంతో వాళ్లు నిందితులను విచారించగా , ఎ1 ధనంజయ గుట్టలో హత్య నేరంలో చేసినట్టు గాను మరియు అతని ప్రమేయంతో పోలీసులు పోలీసు స్టేషన్ ముందు నిలిపి ఉంచిన ఆటోను స్వాధీన పర్చుకున్నారని వివరించాడు . క్రాస్-ఎగ్జామినేషనులో సాక్షి , తన స్నేహితుడు హైదరాబాద్ విమానాశ్రయంలో ఉద్యోగం పొందేందుకు క్యారెక్టర్ సర్టిఫికేట్ కావలసి వచ్చి తాము పోలీసు స్టేషన్ కు వెళ్లమని మరియు తాము ఆ సర్టిఫికేట్ ను సంపాదించామని వెల్లడించారు.

20. పి.డబ్ల్యు.14 మృత దేహం మరియు నేర దృశ్యాన్ని ఫోటోగ్రాఫర్ .ఫోటోలు (పది) ఎగ్జిబిట్ పి.13గా గుర్తింపు వేశారు.

21. పి.డబ్ల్యు.15 హైదరాబాద్ క్లూస్ టిమ్లో సైంటిఫిక్ అధికారి . అతను తన వాంగ్మూలంలో 26-08-2006 తేదీ తెల్లవారు జామున సుమారు 5.00 గంటల సమయంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వెనుక భాగంలోని ధనియాల గుట్టలో హత్య జర్గినట్టుగా తనకు బేగంపేట్ పోలీసు స్టేషన్ లోని ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీసు నుంచి సంచారం రావడంతో తను తన సరం జామాతో ఆ ప్రాంతానికి చేరుకున్నాడని , రెండు గ్రానైట్ రాళ్లు (ఎం.ఓ1), రక్తంతో నానిపోయిన ఒక జేబు రుమాలు (ఎం.ఓ2), రక్తపు మరకలున్న మట్టి , కంట్రోలోడ్ అర్త్ మరియు మూడు ఖాళీ ఐడి లిక్కర్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామని, వాటిని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటర్ (సి.ఎఫ్. ఎస్ఎల్)లో పరీక్షించి నివేదిక అందజేసే నిమిత్తం వాటిని విచారాధికారికి అందజేశామని తెలిపారు.

22. పి.డబ్ల్యు.16 పోలీసు కానిస్టేబుల్ అతను తన వాంగ్మూలంలో 06-09-2006 తేదీ సాయంత్రం 4.30 గంటలకు తను మరో పోలీసు కానిస్టేబుల్ తో కలసి యస్ ఆర్ నగర్ చౌరస్తాకు ఏయస్ ఐ ను అనుసరించి ఆటో నెంబరు ఏపివి 7709తో సహ ఎ 1, ఎ2లను అదుపులోకి తీసుకుని వాళ్లని ఇన్ స్పెక్టర్ ముందు ప్రవేశ పెట్టమని వివరించారు .అతను తన సాక్ష్యంలో ఇంకా చెబుతూ ఎ 2 ప్రమేయంతో తాము ఎ 2తో కలిసి ఫతేనగర్ దగ్గరున్న ఇందిరమ్మ నగర్లోని జహాంగీర్ ఎ3 ఇంటికి వెళ్లి అతన్ని అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్ కు తీసుకువచ్చి ఇన్ స్పెక్టర్ ముందు ప్రవేశ పెట్టమని వివరించారు.

23. పి.డబ్ల్యు.17 ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసిన యస్ .ఐ.పిడబ్ల్యు.18 బేగం పేట్ పోలీసు స్టేషన్ నులో ఇన్స్ స్పెక్టర్ ఆఫ్ పోలీసు అతను కేసు దర్యాప్తు చేసి ఎ1, ఎ2, ఎ3 పైన అభియోగం పత్రం (చార్జ్ షీట్) దాఖలు చేశాడు.తన వాగ్మూలంలో తను దర్యాప్తు జరిపిన తీరును అతను వివరించాడు.

24. రికార్డులోని సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన ట్రయల్ కోర్టు ప్రాసిక్యూషన్ కేసు మొత్తం ప్రాసంగిక సాక్ష్యం (సర్కం స్టాన్షియల్ ఎవిడెన్స్) పైన ఆధార పడిందని మరియు కేసును నిర్ణాయించడంలో పి .డబ్ల్యు.5 మరియు 13ల సాక్ష్యం కొలకమైనది గాను మరియు పి .డబ్ల్యు.5 మరియు 13ల సాక్ష్యాలను పరిశీలించిన మీదట ఎ 1 ను దోషిగా ప్రకటిస్తూ ఎ 1తోపాటు, ఎ2, ఎ3లు నేరం చేసినట్టు అంగీకరించినట్టుగా పి .డబ్ల్యు.13 సాక్ష్యంలో చెప్పక పోవడంతో ఎ 2, ఎ3లు నేరం

చేసినట్టు అంగీకరించినట్టుగా పి .డబ్ల్యు.13 సాక్ష్యంలో చెప్పకపోవడంతో ఎ 2, ఎ3లను విడుదల చేస్తూ తీర్పు వెలువరించింది.

25. ఇహ ఇప్పుడు భారతీయ శిక్షాస్మృతి (ఐపిలసి)లోని సెక్షన్ 304-I ప్రకారం అప్పీలుదారు ఎ 1ను దోషిగా ప్రకరించడానికి సదరు సాక్ష్యం సరిపోతుందా అనేది పరిశీలించాల్సి ఉంది.

26. ఈ కేసులో బాడితుడు – మృతుడిన హత్య చేస్తుండగా చూసిన ప్రత్యక్ష సాక్షుల సాక్ష్యం లేదు .కేసు మొత్తం ప్రాసంగిక సాక్ష్యం పైన ఆధారపడింది .నిందితులపై ప్రతక్ష్య సాక్ష్యం లేనప్పుడు మరియు ప్రాసిక్యూషన్ కేసు ప్రాసంగిక సాక్ష్యం పైన ఆధారపడినప్పుడు , నేరంలో ఇరికించే దోషపూరిత సంగతులు మరియు పరిస్థితులు నిందితుని నేరం వైపు వేలెత్తి చూపడానికి పొరపాటు లేని విధం గాను మరియు నిందితుని అమాయకత్వానికి విరుద్ధంగా ఉండే సందర్భంలో నేరారోపణ సమర్ధనీయమే. అనగా, సాక్ష్యం గొలుసు కత్తులా ఎంత సంపూర్ణంగా ఉండాలంటే ఎటువంటి సహేతుకమైన సందేహాన్ని నిందితుని అమాయకత్వానికి విరుద్ధమైన నిర్ధారణ త్యజ o చేలా ఉండకూడదు మరియు అది నిందితుని చర్యే అనేలాను మరియు ఈ చర్య సమస్త మానవ సంభావ్యతలలో గోచరించే విధంగా ఉండాలి .గొలుసుకట్టులా జరిగే అన్ని పరిణామాలు పరిపూర్ణం గాను మరియు నిర్ణాయక రీతిలో సాక్ష్యాలతో నిరూపించబడాలి.

27. పడాల వీరారెడ్డి వర్సెస్ స్టేట్ ఆఫ్ **ఏపీ (ఏ ఐ.ఆర్ 1990 యస్.సి.79) కేసులో ఒక**

కేసు ప్రాసంగిక సాక్ష్యం పైన ఆధారపడినప్పుడు , అటువంటి సాక్ష్యం తప్పనిసరిగా ఈ క్రింది నిర్దిష్ట ప్రమాణాలను సంతుప్తి పరచాలని గౌరవనీయ అత్యున్నత న్యాయస్థానం స్పష్టీకరించింది:

(1) (1) పరిస్థితుల నేపధ్యంలో నేరారోపణ సమర్ధించబడాలంటే అవి నిర్ణయాత్మకం గాను మరియు స్థిరం గాను నిరూపించబడాలి.

(2) ఆ పరిస్థితులు పొరపాటు లేని విధంగా నిందితుని నేరం వైపు వేలు చూపేందుకు లేకుండా స్థిరమైన వైఖరిని కలిగి ఉండాలి.

(3) ఓ దొంతిగా స్వీకరించిన పరిస్థితులు ఓ గొలుసు కట్టులా మానవ సంభావ్యతలకు లోబడి నిందితుడే నేరం చేశాడు తప్ప మరెవరూ కాదన్న నిర్ణయాన్ని తప్పించుకునేలా ఉండకుండా సమగ్రంగా సంపూర్ణంగా ఉండాలి.

(4) ప్రాసంగిక సాక్ష్యం దోష నిర్ధారణ చేయడానికి సమగ్రం గాను మరియు నిందితుని అపరాధం తప్ప మారేతర వాదానికి సమాధానం చెప్ప గల అసమర్ధత కలిగి ఉండాలి మరియు సదరు సాక్ష్యం నిందితుని దోషిత్వానికి అనుగుణంగా ఉండడమే కాక అతని నిర్దోషిత్వానికి పూర్తి భిన్నమైన ధోరణిలో ఉండాలి.

---

28. ఈ సహజ న్యాయ సూత్రాల వాస్తవాల దృష్ట్యా , సాక్ష్యాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది .ఏపీడబ్ల్యు.282 నెంబరు గల తన ఆటోను నిర్లక్ష్యంగా మితిమీరిన వేగంతో డ్రైవింగ్ చేస్తూ నిలిపి ఉంచిన ఏపీడబ్ల్యు.9994 నెంబరు గల బాధితుడు మృతుడు ఏ 1తో గొడవపడి ఏ 1 ఆటో విండ్ గ్లాస్ ధ్వంసం చేశాడని , ఇంతలో ఏ 2 అక్కడికి వచ్చి ఎ 1ని కలిశాడని , ఆ ఇద్దరూ కలిసి బాధితుడు–మృతుడు అపస్మారక స్థితిని చేరుకున్నాడని ప్రాసిక్యూషన్ కథనం వివరించినప్పటికీ సదరు అంశాలను నిరూపించేందుకు ఆ ప్రదేశం నుంచి ప్రత్యక్ష సాక్షులెవరిని విచారించలేదు .ప్రత్యక్ష

సాక్షం అయినప్పటికి నిందితుని దోషం నిర్ధారించడానికి 'ఉద్దేశం' కూడా కీలక పాత్ర పోషిస్తుంది . కానీ, ప్రస్తుత కేసులో బాధితుడు – మృతుడిని హత్య కవించడంలో 'ఉద్దేశం' నిరూపించాడానికి సాక్షులేవరూ విచారించబడలేదు.

29. శ్యాంలాల్ బిల్డింగ్స్ దగ్గర సంఘటనా స్థలి సమీపంలోని గుడి సెవాసులు తెలిపిన వివరాల ప్రకారం 26-08-2006 తేదీ అర్ధరాత్రి సుమారు 1.00 గంట ప్రాంతంలో కొందరు వ్యక్తులు ఆటో రిక్షాలో వెళ్లరాని , ఆ తర్వాత ధనియాల గుట్ట వైపు నుంచి వాళ్లకి హాహాకారాలు వినిపించాయని, ఆ విషయం రుజువు చేయడానికి కేవలం ఒకే ఒక వ్యక్తిని విచారించారని మరియు పి.డబ్ల్యు.6గా విచారించబడిన ఆ వ్యక్తి కూడా ప్రాసిక్యూషన్ కు అనుకూలంగా సాక్ష్యం చెప్పకుండా ప్రతికూల సాక్షిగా మారాడు.ఆవిధంగా బాధితుడు– మృతుదిని ఆటోలో తీసుకువెళ్లి కొందరు వ్యక్తులు సంఘటనా స్థలిలో హత్య చేశారన్న విషయం రుజువు చేసేందుకు సాక్షు లెవరూ లేకపోవడం గమనార్హం.

30. ట్రయల్ కోర్టు నిర్ధారించినట్టుగా పి .డబ్ల్యు.5 సాక్ష్యం కీలకమైనది , అందుకు కారణం హత్యకు ముందు అతను చివరిసారిగా బాధితుడు –మృతుడు నిందితులతోపాటు కలసి ఉండటాన్ని చూశాడు .ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం , మూసాపేట భారత్ నగర్ లోని శ్రీ రాములు ధియేటర్ ముందు ఎ1 మరియు ఎ2 బాధితుడు –మృతుడిని తీవ్రంగా కొట్టడంతో అతను అపస్మాతక స్థితిని చేరుకున్నాడు . వాళ్లు అతడ్ని లేవడిసి ఏపీ 28డబ్ల్యు.7709 నెంబరు ఆటోలో బలవంతంగా

ఎక్కించి ఫతేనగర్ తీసుకువెళ్లారు . అక్కడ వాళ్లు స్నేహితుడైన జహాంగీర్ ఎ 3ని మరియు మిస్టర్ మసూద్ యల్ డబ్ల్యు .5లను ఎక్కించుకుని అందరూ కలసి అక్కడి నుంచి బేగమ్ పేట్ పరిధిలోని ధనియాల గుట్ట దగ్గర నిర్మానుష్య ప్రాంతానికి అదే ఆటోలో తీసుకు వెళ్లారు . ఆవిధంగా, అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని ఏ 1 మరియు ఏ2 బలాత్కార పూర్వకంగా ఆటోలో తీసుకు వెళ్లారు .ప్రాసిక్యూషన్ కథనంలోని వైవిధ్యం ఇదే . ఒకవేళ బాధితుడు – మృతుడు అపస్మారక స్థితికి గనక చేరుకుని ఉంటే , బలాత్కారపూర్వకంగా తీసుకెళ్ళాల్సిన పని లేదు .పి.డబ్ల్యు.5 వాంగ్మూలంలో తను ఎ 3 ఇంట్లో డిన్నర్ చేస్తుండగా, ఎ1 మరియు ఎ2 అక్కడికి వచ్చి మమ్మల్ని తమతో పాటు రావసిందిగా కోరరాని, ఆటోలో మరో వ్యక్తి ఉండడం గమనించి అతనెవారు అని తాను ప్రశ్నించినప్పుడు అతను తమ స్నేహితుడని , అతను కూడా ఆటో డ్రైవరేనని ఎ 1, ఎ2 లు చెప్పారని , ఎ1, ఎ2, ఎ3తో సహ ఐదుగురు ధనంజయ గుట్టలో వాటర్ పైప్ దగ్గర కూర్చున్నారు . ఎ1, ఎ2, ఎ3 ఇంకా మరో వ్యక్తి ఎ 1 మరియు ఎ2 తీసుకు వచ్చిన ఒరిజినల్ ఛాయిస్ (బ్రాండ్) మద్యం వాళ్ల ఆటోలో తాగారని వివరించాడు.

31. ఆ విధంగా , పి.డబ్ల్యు.5 వాఙ్మూలం ద్వారా తెలిసిందే మిటంటే బాధితుడు – మృతుడు స్మృతిలోనే ఉన్నాడని మరియు అతను తన ఇష్టంతోనే ఎ1 మరియు ఎ2లను అనుసరించడని మరియు ఎ 1, ఎ2, ఎ3లతో కలసి మద్య ం తగాడన్న విషయంలో వాళ్లు గొడవ పడ్డారని గాని లేదా బడితుడు మృతుడు ఎ1 మరియు ఎ2 లతో వెళ్లడానికి ప్రతి ఘటించాడని గాని వెల్లడించ లేదు.

తను బాధితుడు – మృతుని శరీరం పైన గాయాలను ఏమైనా చూసినట్లుగా పి .డబ్ల్యు–5 సాక్ష్యంలో వెల్లడించలేదు.పరిశీలనకు వచ్చిన మరో వైవిధ్య అంశం ఏమిటంటే ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం మృతదేహం సమీపంలో ఖాళీ సారా ప్యాకెట్లు కనిపించాయి అయితే తాము ఒరిజినల్ ఛాయిస్ మధ్యం తాగినట్లు పి.డబ్ల్యు.5 తన వాంగ్మూలంలో పేర్కొన్నాడు.ఆ ప్రకారంగా పసిక్యూషన్ కధనం పి .డబ్ల్యు.5 సాక్ష్యం పరస్పర విరుద్ధంగా ఉన్నాయి .పి.డబ్ల్యు.5 ఇంకా తన వాంగ్మూలంలో తాము ఆ మరో వ్యక్తిని చంపదలచు కున్నామని ఎ 1, ఎ2 తనతో రహస్యంగా చెప్పగా అందుకు తను అభ్యంతరం చెబుతూ నీళ్లు తీసుకురావాలన్న నెపంతో వెళ్ళి మళ్ళీ తిరిగి అక్కడికి వెళ్ల లేదని వెల్లడి ంచాడు.అతను ఇంకా తన వాంగ్మూలంలో తను ఎ 1, ఎ2, ఎ3 మరియు బాధితుడు–మృతుడి పైన దౌర్జన్యం చేయడాన్ని చూడ్డం గాని వినడం గాని చేయలేదని మరియు తాను అక్కణ్ణించి వెళ్లిపోయిన తర్వాత ఏం జరిగిందన్న విషయం తను ఎ 1 ఎ2 ఎ3లను అడగలేదని వెల్లడించాడు .ఆ ప్రకారంగా మృతుని మరణానికి ముందు సాక్షి ఏదైతే వెల్లడించాడో అది ప్రాసిక్యూషన్ కేసుకు అనుగుణంగా లేదు .ఇంతే కాదు అతని సాక్ష్యం ఏ మేరకు విశ్వసించవచ్చోనన్న విషయం కూడా గమనించాలి , ఎందుకంటే క్రాస్ ఎగ్జామినేషన్ లో తనను పోలీసులు తీసుకు వెళ్ళినట్టు గాను మరియు పోలీసు స్టేషన్ లో తనను అక్రమంగా నిర్బంధించారని అతను పేర్కొన్నాడు .ప్రాధమికంగా, తనను పోలీసు స్టేషన్లో రెండు లేక మూడు రోజులు ఉంచినట్టుగా చెప్పి ఆ తర్వాత తనను ఎనిమిది రోజుల పాటు అక్రమ నిర్బంధంలో ఉంచారని పేర్కొన్నాడు .రోజుల సంఖ్య ఎలా ఉన్నాప్పటికి , అతని వాంగ్మూలం తనను పోలీసులు

నిర్బంధంలోకి తీసుకున్నట్టు మరియు భారతీయ నేర శిక్షాస్మృతి (సి.ఆర్.పి.సి)లోని సెక్షన్ 164 స్టేట్ మెంట్ నమోదు చేసే ముందు కొన్ని రోజులపాటు పోలీసుల నిర్బంధంలో ఉంచారని తెలుపుతోంది.ఇంకా అతను తన వాంగ్మూలంలో తను భారతీయ శిక్షాస్మృతి (సి.ఆర్.పి.సి) లోని సెక్షన్ 164 వాంగ్మూలం (స్టేట్ మెంట్ )లో పోలీసులు సూచించినట్టుగా పేర్కొన్నానని చెప్పాడు .ఈ నేపధ్యంలో భారతీయ శిక్షాస్మృతి (సిఆర్ పి .సి)లోని సెక్షన్ 164 వాంగ్మూలం (స్టేట్ మెంట్ ) పలు అనుమానాలకు బలమిస్తోంది . ఎందుకంటే అది అతను స్వచ్ఛందంగా వెల్లడించినది కాకపోవడం మరియు పోలీసులు చెప్పిన రీతిలో ఇచ్చినది కావడం .ఇకపోతే తను చివరిగా ఛూషనన్న వాదం దానంతట అదే బలహీనమైన సాక్ష్య భాగంగా మారింది మరియు దానిని విశ్వసించడానికి ప్రాసిక్యూషన్ విభాగాన్ని బలోపేతం చేయడం ఆవశ్యకం.

32. అప్పీలుదారుడినిదోషిగా తేల్చడానికి ట్రయల్ కోర్టు విశ్వశించిన ఇతర సాక్షి అపరాధంగీకార– సహిత–ఏ1 స్వాధీన పంచనామా సాక్షి పి.డబ్ల్యు.13.అభియోగ పత్రం (చార్జ్ షీట్) ప్రకారం ఇన్ స్పెక్టర్ యస్ ఆర్ నగర్ ఆటో స్టాండింగ్ ఏపీ28వి7709 నంబరు గల ఆటోతో పాటుగా ఎ1 మరియు ఎ2లను అదుపులోకి తీసుకున్నారు .పి.డబ్ల్యు.16ను విచారించగా, తను కోటెశ్వర రావు అనే పేరు గల మరో కానిస్టేబుల్ ఎయస్ .ఐ శ్రీ కామేశ్రర రావును యస్ ఆర్ నగర్ చౌరస్తా వరకు అనుసరించి ఎ 1 మరియు ఎ 2లు ఏపీ 28వి7709 నెంబరు గల ఆటోలో కూర్చొని ఉండగా వాళ్లని అదుపులోకి తీసుకుని ఆటోతో సహ వాళ్లని పోలీసు స్టేషన్ కు తరలించాడు.పి.డబ్ల్యు.13 వాంగ్మూలం

ప్రకారం ఎ 1 అపరాధంగీకార వాంగ్మూలాన్నినమోదు చేసిన తర్వాత , పోలీసులు స్టేషన్ ముందు ఉంచిన ఆటో రిక్షాలో స్వాధీన పర్చుకున్నారు .అంటే, పోలీసులు అప్పటికే నిందితుని ప్రమేయంతో తీసుకు వచ్చి పోలీసు స్టేషన్ వద్ద ఉంచినట్టుగా వెల్లడించిన విషయం సాక్ష్యాధార చట్టం ( ఎవిడెన్స్ యాక్ట్) లోని సెక్షన్ 27 ప్రకారం ఆమోద యోగ్యమైన పరిణామంగా పరిగణించబడదు.

33. అప్పీలుదారుని తరపున విద్యావంతుడైన ఈ కోర్టు న్యాయవాది పర్వతం పెంటయ్య కేసులోని (పైన పేర్కొనబడింది) తీర్పును ఆధారంగా చేసుకుని **కోర్టుకు సమర్పించిన** కేసులో ట్రయల్ కోర్టు నిందితుడి స్వచ్ఛంద నేరాంగీకార వాంగ్మూలాలతో వ్యవహరించేటప్పుడు సాక్ష్యాధార చట్టం (ఎవిడెన్స్ యాక్ట్ ) లోని సెక్షన్ 27 ప్రకారం దృష్టిలో పెట్టుకోవాల్సిన సహజ న్యాయ సూత్రాలను పునరుద్ఘాటించింది. తీర్పులో ఈ కోర్టు ఈ కింది విధంగా పేర్కొంది:

"నిందితుడు ఏ సమాచారం ఇచ్చినా తత్ ఫలితంగా ఒక వాస్తవం ఆ విష్కరించబడినప్పుడు , కేవలం ఆ సమాచారం మాత్రమే సాక్ష్యాధార చట్టం (ఎవిడెన్స్ యాక్ట్ )లోని సెక్షన్ 27 ప్రకారం రక్షించబడుతుంది.ఆ విధంగా కేవలం స్వచ్ఛంద అపరాధంగీకార వాంగ్మూలంలోని ఆ భాగం మాత్రమే నిందితులకు వ్యతిరేక సాక్ష్యంగా అనుమతించబడుతుంది . సాక్ష్యాధార చట్టం (ఎవిడెన్స్ యాక్ట్)లోని సెక్షన్ 27 కింద చేర్చబడిన ప్రాధమిక అభిప్రాయ ప్రకారం తదుపరి సంఘటనల స్థిరీకరణ సిద్ధాంతం ఆ విష్కరించబడింది.ఖైదీ ద్వారా లభించిన ఏదేని శోధనలలో ఏ సమాచార బలం ఆధారంగా కనుగొనబడిందో, సదరు పరిశోధన ఖైదీ అందించిన సమాచారం వాస్తవం అన్న హామీని ఇస్తుంది.సమాచారం అపరాధాగీకారం కావచ్చు లేదా స్వభావ స్వరూపాలలో నేరమారోపింపబడనిది. కావొచ్చు, కాని అది వాస్తవాన్ని ఆవిష్కరించడంలో ఫలితం కనబరిస్తే అది సందర్భోచిత సమాచారం అనబడుతుంది సందర్భోచిత సమాచారం అనబడుతుంది. 'సందర్భోచిత వాస్తవాలు' సెక్షన్ 27 కింద పలికించిన విధంగా విషయం వెలుగు చూసిన ప్రదేశాన్ని , దాని విషయమై నిందితునికున్న పరిజ్ఞాన్ని స్వీకరిస్తుంది, కాని ఇచ్చిన సమాచారం సందర్భోచితంగా ఆ సాక్ష్యాధారాలకి సంబంధించినదై ఉండాలి."

34. ఆ విధంగా ఏపీ 28వి7709 నెంబరు గల ఆటో , ఏంఓ6, పోలీసులు ముందే ఎ 1 మరియు ఎ 2 ను అదుపులోకి తీసుకున్న సమయంలో పోలీసు స్టేషన్ లో నిలిపి ఉంచిన ఆటోను నిందితుని అరపరాధంగీకారం ఆధారంగా కనిపెట్టిన ముఖ్యమైన వస్తువు (మెటీరీయల్ ఆబ్జెక్ట్ ) గా పరిగణించ లేము . నేరంతో గాని , ఈ సంఘటనతో గాని ఎం .ఓ.6 సంబంధం కలిగి యున్నట్లుగా ప్రాసిక్యూషన్ ఎలాంటి ఆధారాలను చూపించ లేకపోయింది . ఎం.ఓ.6 స్వాధీనత వాస్తవాన్ని బయట పెట్టి నట్టుగా కాని లేక ఎ 1 ఇచ్చిన రికవరీ సమాచారం వాస్తవమని లేదా ఏది ఏమైనప్పటికి ఎ 1ను నేరంలో చేర్చడానికి అది ఒక నిందాత్మక స్వరూప స్వభావంతో కూడుకున్నదిగా పరిగణించలేము .ఆ ప్రకారం, ట్రయల్ కోర్టు ఎ 1 అపరాధంగీ కారంపైన విశ్వసముంచడం , అనుమతించదగని సాక్ష్యం , మరియు ఆటో స్వాధీనం , అప్పీలు దారుడిని దోషిగా తేల్చడానికి పటుత్వం గల శాస్త్రోక్తమైన నియమంగా పరిగణించబడదు.

35. పరిస్థితుల గొలుసు (సందర్భాల లింక్ ) ఏమత సమగ్రంగా ఉండాలంటే నేరం నిందితుడు తప్ప మరెవరూ చేయలేదన్న అభిప్రాయం నుంచి పలాయనం అయ్యేలా ఉండకూడదు.కానీ ప్రస్తుత కేసులో బాడితుడు –మృతుడు చివరిసారిగా ఎ 1, ఎ2 మరియు ఎ 3లతో కనిపించడన్న విషయాన్ని నిరూపించడం మినహా నిందితులకు వ్యతిరేకంగా ఇతర సాక్ష్యామంటూ ఏదీ లేదు.చివరిసారిగా అగుపించడన్న సాక్ష్యం కూడా మిక్కిలి దుర్బల సంఘటన మాత్రమే కాక ఒక నిర్ధిష్ట నిందితుడి నేరం వైపు వేలు చూపించే ఖచ్చితమైన వైఖరితో లేదు.

పి.డబ్ల్యు.5 సాక్ష్యం కూడా అనుమానాలకు తావిస్తోంది , అందుకు కారణం ప్రాసిక్యూషన్ కధనానికి అది పరస్పర విరుద్ధంగా ఉండడ ం మరియు అతన్ని కూడా ప్రతికూల సాక్షిగా భిన్నభిప్రాయం వ్యక్తం చేయడంతో ప్రాసిక్యూషన్ ఆవిధమైన అభిప్రాయానికి వచ్చింది .అలాంటి సాక్ష్యం ఆధారంగా ఎ 1ను దోషిగా తేల్చి ఒకే రకమైన సాక్ష్యం ఆధారంగా సహనిందితులైన ఎ 2 ఎ3లను సంశయ లబ్ధి (బెనిఫిట్ ఆఫ్ డౌట్ ) కింద నిర్దోషులుగా ప్రకటించినపుడు అదే సంశయ లబ్ధిని ట్రయల్ కోర్టు ఎ 1కు వర్తింప చేయకుండా అతని పట్ల వివక్ష చూపడమన్నది సహేతుకం కాదు .ప్రాసిక్యూషన్ ప్రవేశ పెట్టిన సాక్ష్యం సమస్త మానవ సంభావ్యతలతో నిందితుడు బాధితుడు – మృతుడిపై హత్యనేరానికి పాల్పడినట్లుగా ఎటువంటి అనుమానానికి తావీయదు .న్యాయానుసారమైన అభిప్రాయానికి వచ్చేందుకు ఆధార భూతమైన వాస్తవాలు సహేతుకమైన సందేహానికి అతీతంగా ప్రాసిక్యూషన్ ద్వారా నిరూపించబడాలి.కానీ రుజువు చేసే భారాన్ని నెరవేర్చడంలో ప్రాసిక్యూషన్ విఫలమైంది .కనుక ఎ 1 పైన నేరా నిర్ధారణ మరియు శిక్షను విధిస్తూ ట్రయల్ కోర్టు వెలువరించిన ఉత్తర్వులు సరియయైన వాస్తవిక అంశాల పైన మరియు సౌష్టవ న్యాయ సూత్రాల పైన ఆధారపడకపోవడంతో రద్దు చేయడమైనది.

36. ఫలితంగా, క్రిమినల్ అప్పీలు అనుమతించడమైనది మరియు యస్ .సి నెంబరు.243/700లో 08-01-2007న మూడో అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎ 1ను దోషిగా పేర్కొంటూ భారతీయ శిక్షాస్మృతి (ఐపిలస్లోని సెక్షన్ 304-I కింద 8 ఏళ్ల కఠిన కారాగార

శిక్ష విధిస్తూ వెలువరించిన ఉత్తర్వులను రద్దు పరుస్తూ అప్పీలుదారుడు – ఎ1ను సదరు నేరాన్నించి విముక్తి చేయడమైనది .అప్పీలుదారుడు–ఎ1 జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నందున , మారేతర కేసులో/నేరంలో ప్రమేయం లేకపోతే అతన్ని తక్షణం విడుదల చేయాల్సిందిగా ఆదేశించడమైనది.అపరాధ రుసుము ఏదైనా అప్పీలు దారుడు –ఎ1 చెల్లించి ఉన్నట్లయితే దాన్ని తిరిగి ఇచ్చి వేయాల్సింది బెయిల్ బాండ్లు రద్దు చేయబడి ష్యూరిటీలు (పూచీకత్తులు) విడుదలైనట్లుగా ఉత్తర్వులియబడినవి.

వివిధ పిటిషన్లు ఏమైనా మిగిలి ఉంటే వాటిని ముగించడమైనది.

**డాక్టర్ జి. రాధ రాణి, జె**
**జనవరి 28,2022**